News Date	29-12-2017
Publication	Eenadu
Media Type	Newspapers
Publication Type	Regional Daily
Page No.	10
Language	Telugu
Edition	Hyderabad

2018లో ఆర్థిక విజయోస్తు!

మరో రెండు రోజుల్లో.. కొత్త ఏడాది పలకరించబోతోంది. ఈ నేపథ్యంలో.. 2017లో చేసిన ఆర్థిక పొరపాట్లను సరిదిద్దుకుంటూ.. మరింత ఆర్థిక విజయాన్ని సొంతం చేసుకునే దిశగా దృష్టి సారించాల్సిన సమయం ఇది. దీనికోసం పలువురు ఆర్థిక నిపుణులు ఇస్తున్న సూచనలు, సలహాలేమిటో చూద్దామా!

సొంత నిర్ణయం తీసుకోండి..

- దినేశ్ లోహియా, పొందర్, సీఈఓ, 5nance.com

సంప్రదాయ పద్ధతుల్లో పొదుపు చేసే రోజులు పోయాయి. ఎవరో చెప్పారని మదుపు చేయడం కాకుండా.. ఇప్పుడు మీ సొంతంగా అవగాహన పెంచుకోవాల్సిన అవసరం పెరిగింది. మారుతున్న పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి. ఆర్థిక లక్ష్యాలన్నీ ఒకదానితో ఒకటి అనుసంధానమై ఉంటాయి. మీరు తీసుకొనే ఒక పొరపాటు నిర్ణయం మీ లక్ష్యాలన్నింటిపైనా ప్రభావం చూపిస్తుంది. మీ ఇష్టాలపై నియంత్రణ పెంచుకునేందుకు ప్రయత్నించండి. దీనివల్ల మీరు ఎంత పొదుపు చేయగలుగుతున్నారో చూసుకోండి. వృథా ఇష్టాలు తగ్గినప్పుడే పొదుపు పెరుగుతుందని మర్చిపోకండి. పెట్టుబడుల్లో కూడా క్రమబద్ధం ఉండేలా చూసుకోండి. ప్రతి మూడు నెలలోసారి మీ పెట్టుబడులను సమీక్షించుకోవడం అలవాటు చేసుకోండి. దీనివల్ల అదనంగా 2-3శాతం ఆర్జించేందుకు వీలవుతుంది. మీ లాభాలను ఎప్పుడు స్వీకరించాలో కూడా దీనివల్ల అర్థం అవుతుంది. దీర్ఘకాలంలో మీ డబ్బు రాబోకాలు ఎలా ఉంటాయో చూసుకోండి. ముఖ్యంగా దుబారాలకు సంబంధించిన చెల్లింపులకు ముందునుంచే ప్రణాళికలు వేసుకోండి. ఆర్థిక విజయాన్ని సాధించేందుకు ఎళ్ళన అర్థంపుటలు ఏర్పడుతున్నాయో గమనించండి. వాటిని అధిగమించేందుకు ప్రయత్నించండి.

దీర్ఘకాలాన్ని చూడండి...

- రామ్‌నాథ్ వేంకటేశ్వరన్, ఎండ్ మేనేజర్, ఎల్ఐసీ మ్యూచువల్

2017లో ఈక్విటీ మార్కెట్లు మంచి రాబడినిచ్చాయి. దీంతోపాటు మంచి మదుపరులు స్టాక్ మార్కెట్లో పెట్టుబడుల వైపు ఆకర్షితులవుతున్నారు. మొదటిసారి ఈక్విటీ మార్కెట్లో మదుపు చేసేవారు.. మార్కెట్లో స్థిరంగా రాబడి ఉండదు. పైగా హెచ్చుతగ్గులు ఉంటాయని తెలుసుకోవాలి. మార్కెట్లో దిద్దుబాటు వచ్చినా.. దీర్ఘకాలిక దృష్టితో మదుపు చేసేవారు పట్టించుకోకూడదు. పైగా మరింత మొత్తాన్ని మదుపు చేసేందుకు ప్రయత్నించాలి. భారత ఆర్థిక వ్యవస్థ పనితీరు మున్ముందు మెరుగ్గా ఉండే అవకాశం ఉంది. కొన్నాళ్ళుగా మదుపరులు పట్టించుకోని కొన్ని రంగాలు 2018లో మంచి ఫలితాలను ఇచ్చే అవకాశం ఉంది.

ద్రవ్యోల్బణాన్ని అధిగమించండి..

- సిద్ధార్థ రస్తోగి, డైరెక్టర్, అండ్ ఫ్రైవేట్ వెల్త్

కొన్ని ఇబ్బందులు ఎదురయినప్పటికీ మార్కెట్ సూచీలు కొత్త స్థాయిలను తాకుతున్నాయి. ప్రస్తుతం ద్రవ్యోల్బణాన్ని తక్కువగా అంచనా వేయకోవాలంటే.. ఉన్న ఏకైక పెట్టుబడి మార్గం.. ఈక్విటీలు. కాబట్టి, మంచి నాణ్యమైన షేర్లలో మదుపు చేయడానికి ప్రయత్నించాలి. ప్రస్తుతం మదుపరులు మంచి స్మాల్ క్యాప్ మనేజర్లను, మ్యూచువల్ ఫండ్లను చూసుకోవాలి. 22శాతం మించి ఈఎస్ఎస్ ఉన్న షేర్లను ఎంచుకోవాలి. పెట్టుబడి వినియోగ ప్రస్తావనలను ఉత్పత్తి చేసే పెద్ద కంపెనీలపై దృష్టి సారించాలి. 2018లో ఇవి మంచి లాభాలను అందించే అవకాశం ఉంది.

ఆరోగ్యానికి ప్రాధాన్యం..

- జగన్నాథన్, సీఎండీ, స్టార్ హెల్త్ అండ్ అల్లీడ్ ఇన్సూరెన్స్

వైద్య ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరికీ కచ్చితంగా ఆరోగ్య బీమా ఉండాల్సిందే. సాధారణ ఆరోగ్య బీమా పాలసీతోపాటు, క్రిటికల్ ఇల్నెస్ కవర్, టాపప్ ఆప్షన్‌తో పాలసీలను ఎంచుకోవాల్సిన అవసరం ఇప్పుడు ఎంతైనా ఉంది. వీటితోపాటు ఇప్పుడు మధుమేహం, క్యాన్సర్, గుండె జబ్బులాంటి వాటికి ప్రత్యేక పాలసీలు అందుబాటులో ఉన్నాయి. అవసరాన్ని బట్టి, వీటిని తీసుకోవాలి.

ఆధార్ అనుసంధానంతో..

- ఆతిశ్ కె శ్రీవాత్సవ, ఎండీ-సీఈఓ, పేమనీ పెమెంట్స్

ఈ ఏడాదిలో బీమా రంగం అనేక పాలసీలతో లను అందిపుచ్చుకొంది. కొత్త ఏడాదిలో ఇది మరింత పెరిగే అవకాశం ఉంది. దీంతోపాటు బీమా పాలసీలకు ఆధార్ అనుసంధానం చేయడం కూడా కొత్త ఏడాదిలో ముఖ్యమైన విషయమే. దీనివల్ల పాలసీల ఈ-పేమెంట్ సమర్థంగా పూర్తవుతుంది. పైగా మోసాలకు ఆస్కారం కూడా తగ్గుతుంది.